# అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- గ్రామాల్లో జోరుగా ప్రచారం



విఠాయిపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, అక్టోబర్ 30 : కల్వకుర్తి ఎమ్మెల్యేగా మరో మారు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగా మిగా నిలిపేలా చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు మున్సిపా లిటీ పరిధిలోని 8వ వార్డు సంకటోనిపల్లి, బీసీ కాలనీ, 10వ వార్డు విఠాయిపల్లి, రాముసుంతల గ్రామాల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 8వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వ కుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, 10వ వార్డు విఠాయిపల్లి, రాముసుంతలలో నిర్వహించిన ప్రచా రంలో అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యా దవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదన్నారు. నియోజకవర్గ ప్రజలం దరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నేనావత్ అనురాధ, ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, గంధ్రాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ కమఠం రాధమ్మ, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు అర్జున్‌రావు, నేనావత్ పత్యానాయక్, ఎంపీటీసీలు సరిత, దోనాదుల కుమార్, సర్పంచ్ సోన, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్ గౌడ్, కమఠం వెంక టయ్య, సురమల్ల సుభాష్, జంతుక అల్లాజీ, వస్పుల సాయిలు, శ్రీను, జహంగీర్, చలిచీమల సతీశ్, కొమ్ము ప్రసాద్, తోట కృష్ణ, దేరంగుల వెంకటేశ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలోనే సంఘాలు బలోపేతం**

బీఆర్ఎస్ పాలనలోనే సహకార సంఘాలు బలోపేతం అయ్యావని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో డీసీసీబీ డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ అధ్య క్షతన కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల సహ కార సంఘాల పాలకవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రైతులకు అన్ని రకాల సేవలను అందించటంలో సహకార సంఘాలు ముందున్నాయని, ఉమ్మడి పాలనలో సహకార సంఘాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సహకార సంఘాల పాలకవర్గం మొత్తం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగాత ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సింగి ల్‌విండో చైర్మన్లు జనార్దన్ రెడ్డి, భాస్కర్‌రావు, దుర్గయ్య, తిరుమల్‌రెడ్డి, వైస్ చైర్మన్లు శేఖర్, సత్యం, రాజవర్ధన్, రవి, సహకార సంఘాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

**విజయం తథ్యం**

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆ ర్ఎస్ పార్టీకి ఘన విజయాన్ని కట్టబెడతాయని, కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ విజయం తథ్యమని ఏఎంసీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట గిరియాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించటం తథ్యమని పేర్కొ న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, కమఠం వెంకటయ్య, కాలే విక్రం, సైదు లు, కొమ్ము ప్రసాద్, చలీచీమల సతీశ్, మీసాల కృష్ణయ్య, జంతుక శివ, దార యాదయ్య తదితరులు ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసిన ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

తలకొండపల్లి, అక్టోబర్ 30 : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేప డుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలను అందుతున్నాయని ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌జీ అన్నారు. ఆదివారం రాత్రి ఆరెకటిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జహంగీర్‌తో కలిసి ఆయన వైద్యారో గ్యశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి ఆరెకటికల సమస్యలను పరిష్కరించా లని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఆరెకటికలు మద్దతు తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరెకటికలు కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆరెకటి కలకు సూచించారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నాగేశ్వర్‌జీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి ఆలయానికి విరాళం

వెల్దండ, అక్టోబర్ 30 : మండలంలోని కొట్రలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం పలువురు విరాళాలు అందజేశారు. కల్వకుర్తి పట్టణంలో నివాసం ఉండే మిర్చి బండి నిర్వాహకులు సంతోష్‌గౌడ్ రూ.10 వేలు, అక్కి బాలస్వామిగౌడ్ రూ.5 వేలు నగదు విరా ళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆల య నిర్వాహకులు అభినందించారు. ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పా టునందించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగరాజుగౌడ్, ఉ డుతల వెంకటయ్యగౌడ్, అల్లాజీగౌడ్, సాయిలుగౌడ్, నాగయ్యగౌడ్, మడ్డి అంజయ్యగౌడ్, చిల్వేరు వెంకటయ్యగౌడ్, సాయిలుగౌడ్ ఉన్నారు.



ఆర్థిక సాయాన్ని అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## ఉన్నత చదువులకు ఆర్థిక సాయం

కల్వకుర్తి, అక్టోబర్ 30 : కల్వకుర్తి మండలం భగత్‌సింగ్ తండాకు చెందిన సురేఖకు ఉన్నత చదువుల కోసం సోమవారం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ నుంచి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పంపిణీ చేశారు. పేదరికంతో బాధపడుతున్న సురేఖ ఉన్నత చదువుల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ము న్సిపల్ చైర్మన్ సత్యం తమ ట్రస్ట్ నుంచి ఆర్థిక సాయాన్ని అం దజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఊర్కొండ, అక్టోబర్ 30 : పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని మహబూ బ్‌నగర్ డీపీవో వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం మండ లంలోని ఊర్కొండపేట, రేవల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే పోలింగ్‌కు కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్ సౌక ర్యంతోపాటు బాత్‌రూంలు, దివ్యాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆకార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌తోపాటు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి..

- బీఆర్ఎస్‌లో చేరిన కుర్మిద్ద తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 30 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి మండల వైస్ ఎంపీపీ గోవర్దన్, కార్మిక సంఘం నాయకులు కౌన్సి లర్ సూర్యప్రకాశ్‌రావు అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం కుర్మిద్దతండాకు చెందిన ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అ నంతరం వారు మాట్లాడుతూ తె లంగాణలో అమలు చేస్తున్న సంక్షే మ పథకాలు దేశంలో అగ్రగామిగా నిలవడంతో పాటుగా దేశానికి ఆద ర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ ఉన్నతికి కృషి చేయాలని, పార్టీ సంక్షేమ పథ కాలను అర్హులందరికీ చేరే విధంగా చూడాలని కోరారు. అంతకు ముందు ఎంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆ ర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపునకు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు కృషి చేయాలని కోరగా తామంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నామని గ్రామస్తులు ప్రకటిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నె శ్రీను, రుక్కు య్య, యాదగిరిరెడ్డి, భీముడు, తిరుపతయ్య, ఉపసర్పంచ్ రవీం దర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న కుర్మిద్దతండాకు చెందిన నాయకులు

## పోలీస్ సిబ్బంది కవాతు

ఆమనగల్లు, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆమన గల్లు సీఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో పాటు ప్రత్యేక బలగాలతో కలిసి పట్టణంలోని గుర్రంగుట్టకా లనీ, నుచ్చుగుట్టతండా, ఎర్రబీక్యతండాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎలక్షన్లలో ప్రజలు ప్రశాంతంగా ఓటు వేయాలని, ఎటువంటి అల్లర్లు సృష్టించిన , నిబంధ నలు ఉల్లంగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కవాతులో ఎస్సై బలరాం, ప్రత్యేక బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆమనగల్లులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబర్ 30 : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ రాధాకృష్ణ ట్రస్టు తర పున ఆదుకుంటామని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండలంలోని ఏక్వాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డె సత్తయ్య సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ సోమవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రాధాకృష్ణ ట్రస్టు తరఫున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మా ట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీర య్య, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, ఉపసర్పంచ్ ముత్యాలు, వార్డు సభ్యులు భిక్షపతి, జంగయ్య, నాయకులు శ్రీశైలం, వీరేశ్, జహంగీర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, అక్టోబర్ 30 : మండల కేంద్రానికి చెందిన మంగళగిరి లక్ష్మమ్మ అనే మహిళ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ. 5వేల ఆర్థిక సాయాన్ని పంపించారు. దీంతో మండల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే పంపించిన డబ్బులను కుటుంబసభ్యు లకు అందజేశారు. అదే విధంగా కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కొట్ర సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, వైస్ఎంపీపీ గోపాల్‌నాయక్, గుండాల సర్పంచ్ మైసయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, చలిచీమల నిరం జన్, కృపానందం, రాము, ప్రసాద్, శ్రీను, ప్రభాకర్, గజిని శ్రీను, శేఖర్ తది తరులు ఉన్నారు.